అకాల వర్షంతో రైతుల ఆందోళన

- తడిసిన మిర్చి కల్లాలు
- టేకుమట్ల మండలం సోమనపల్లిలో ఇంటిపై పిడుగు

పిడుగుపాటుకు ధ్వంసమైన గోడలు, కాలిపోయిన కూలర్

మంగపేట/ వాజేడు/ కాటారం/ టేకుమట్ల, మార్చి 22 : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి రైతులు ఆందోళన పడ్డారు. వర్షం రాకను గమనించిన రైతులు హుటాహుటిన మిర్చి కల్లాల వద్దకు వెళ్లి తడవకుండా టార్పాలిన్ షీట్లు కప్పుకున్నారు. పలు చోట్ల మిర్చి తడిసింది. కాటారం మండలం పలుచోట్ల వరి పంట నేల వాలింది. గుండ్రాత్‌పల్లిలో మామిడి కాయలు నెలరాలాయి. టేకుమట్ల మండలం సోమనపల్లి జంగిడి పోషాలు ఇంటి చివరన పై భాగంలో పిడుగు పడింది. దీంతో గోడ దెబ్బతినడటం పాటు, పగుళ్లు తేలాయి. ఇంటిలోని కరెంటు మీటర్, వైరింగ్ మొత్తం కాలిపోయింది. ఫ్యాన్లు, టీవీ, కూలర్, వాటర్ మోటర్, మొదలైన సామగ్రి కాలిపోవడంతో సుమారు రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు పోశాలు తెలిపారు. మరో మూడు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలుపడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులతో సమాజ సేవ

నిందితులతో పీఎస్ పరిసరాలను శుభ్రం చేయిస్తున్న ఎస్సై

ములుగురూరల్, మార్చి 22 : ములుగు పీఎస్ పరిధిలో ఇటీవల పట్టుబడిన ఆరుగురు డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులతో ఎస్సై వెంకటేశ్వర్‌రావు ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు గంటలపాటు సమాజ సేవ శిక్ష అమలు చేశారు. ఎస్సై మాట్లాడుతూ సబ్ కోర్టు జడ్జి కన్నయ్యలాల్ తీర్పు మేరకు పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో కమ్యూనిటీ సర్వీసు ప్రోగ్రామ్ కింద పరిసరాలను శుభ్రం చేయించినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జరిమానాతోపాటు కమ్యూనిటీ సర్వీసు చేయించడం వలన వాహనదారుల్లో మార్పు వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

గ్రామ పంచాయతి కార్యాలయము-పసర
మం॥ గోవిందరావుపేట, జిల్లా ములుగు.

ఆర్.సి.నెం. 56/2025 **వేలము ప్రకటన** తేది: 15-03-2025

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! ములుగు జిల్లా గోవిందరావుపేట మండలము పసర గ్రామ పంచాయితికి సంబంధించిన తైబజార్ సంత నుండి ఫీజులు పసూలు చేయుటకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన **2025-2026 సం॥నకు** అనగా **తేది. 01-04-2025** నుండి **31-03-2026** వరకు శ్రీయుత ఎం.పి.ఓ. పం.రా గ్రా.అ.). మండల ప్రజా పరిషత్, గోవిందరావుపేట గారిచే కాని వారి నుండి ఆమోదము పొందిన అధికారి గారిచే గ్రామ పంచాయతి పసర కార్యాలయంలో **తేది: 26-03-2025 రోజున సమయం సా॥ 03.00 గం.లకు** ఈ క్రింద పేర్కొనబడిన షరతులు, నిబంధనలకు లోబడి వేలము వేయబడును. కావున పైన పేర్కొనబడిన వేలములో పాల్గొనదలచినవారు, ఈ క్రింది షరతులకు, నిబంధనలకు లోబడి వేలములో పాల్గొనవలసియుంచును.

వివరములు	డిపాజిట్ రూ॥ (డి.డి. రూపములో)	షెడ్యూల్ ఫామ్ ధర
తైబజార్ (గంపచిట్టి)	రూ ॥ 50,000/-	రూ॥ 200/-

మిగత వివరములు కార్యాలయ పని వేళ లో తెలుసుకొనగలరు.

సం/- శ్రీమతి సంగినేని స్వేత, పంచాయతి కార్యదర్శి, (FAC), గ్రామ పంచాయతి, పసర, సెల్: 7396123070
సం/- శ్రీ నెల్లుట్ల సృజన్‌కుమార్, ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయతి, పసర, సెల్: 9985340280

ప్రతిపాదనలు త్వరగా సమర్పించాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
- సరస్వతి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

కృష్ణకాలనీ, మార్చి 22 : సరస్వతి పుష్కరాలకు చేపట్టనున్న తాత్కాలిక ఏర్పాట్లకు అంచనా ప్రతిపాదనలు త్వరగా సమర్పించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ, పర్యాటక ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. గతంలో శాశ్వత పనులకు అంచనాలు అందజేశారని, కానీ, కొన్ని తాత్కాలిక పనులు చేపట్టాల్సి ఉన్నందున ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. పుష్కరాల్లో చేసిన ఏర్పాట్ల సమాచారం భక్తులకు తెలిసేలా మొబైల్ యాప్ తయారు చేసే అంశాలను పరిశీలించారు. టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని, ప్రధాన కూడళ్లలో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించేందుకు జోన్ల వారిగా విభజించి, ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని డీపీవోకు సూచించారు. విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరిలో చలువ పందిళ్లు వేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలాలు వద్ద మరుగుదొడ్లు, మంచి నీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భక్తులు పుష్కర సమాచారం తెలుసుకోవడానికి అనువుగా క్యూ ఆర్ కోడ్ ముద్రించాలని సూచించారు. అలాగే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపుపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కాటారం, మహదేవపూర్ మండలాల్లో ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు, అలాగే రేగొండ మండలంలో బుద్దారం నుంచి రామన్నగూడెం తండా వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన భూముల కేటాయింపు విషయమై అటవీశాఖ అధికారులతో సమీక్షించారు. సమావేశాల్లో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఈఈ యాదగిరి, తహసీల్దార్లు, మెగా ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

చిట్యాల : రామచంద్రాపురంలో కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శిస్తున్న వెంకటరమణారెడ్డి

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

కృష్ణకాలనీ / చిట్యాల, మార్చి 22 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి, చిట్యాల మండలంలోని పలు బాధిత కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా జవహర్ నగర్‌కాలనీలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. సింగరేణి టీ -2 క్వార్టర్స్‌కు చెందిన టీబీజీకేఎస్ నాయకుడు మిరుపాల నర్సింహారావును, సుభాష్ కాలనీకి చెందిన చాతరాసి అనిల్ తల్లి ముత్యాలమ్మ మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన మ్యాదరి సాంబలక్ష్మి, నలిమేల చంద్రయ్య, కొత్తపేటకు చెందిన మేకల చందు, జడలపేటలో ఆడిదల సంజీవరెడ్డి, రామచంద్రపురంలో సూర కుమారస్వామి వివిధ కారణాలతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, జడల్‌పేటలో ప్రమాదవశాత్తు గాయపడిన మేరుగు సారంగపాణిని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ భూపాలపల్లి టౌన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, మాజీ కౌన్సిలర్ మురళీధర్, పట్టణ నాయకులు కవ్వంపల్లి శేఖర్, డాక్టర్ రఘు, డాక్టర్ తిరుపతి, వాసాలరవి, దేవేందర్, రాజు, కాటం రాజేశ్, రాజు, నర్సింహాచారి, కరాటే శ్రీనివాస్, గురిజాల శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, నాయకులు సదానందం, చిట్యాల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు ఉన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించొద్దు

మంగపేట, మార్చి 22 : ప్రస్తుత పరిస్థితుల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ఎవరూ ప్రోత్సహించవద్దని స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడారు. బెట్టింగ్ యాప్‌లు ఆడి పెద్ద ఎత్తున నష్టపోయి యువత ప్రాణాలు పోగొట్టుకున్న ఉదంతాలు అనేకంగా ఉన్నాయన్నారు. పిల్లలు ఫోన్‌లతో ఏం చేస్తున్నారో అని నిత్యం ఓ కన్నేసి ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. అవసరాలకు మించి వారికి డబ్బు ఇవ్వొద్దన్నారు. బెట్టింగ్‌లకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే డయల్ 100, లేదా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ములుగురూరల్, మార్చి 22 : ములుగు జిల్లా కేంద్రం పరిధిలోని గట్టమ్మ దేవాలయం సమీపంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు శనివారం ఆశ వర్కర్లు శిరీష, నీలా ఓఆర్ఎస్ 150 ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండుతున్న ఎండల కారణంగా కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. తలకు కాటన్ క్లాత్ కట్టుకోవాలని సూచించారు. నీరసంగా అనిపించినా, అనారోగ్య సమస్య తలెత్తినా వెంటనే దవాఖానను సంప్రదించాలని, అధికంగా నీటిని తీసుకోవాలని సూచించారు.

మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

గోవిందరావుపేట, మార్చి 22 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పస్రా జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీశ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీరణ పోరాటం చేసిన మహనీయుడు మంద కృష్ణ అని కొనియాడారు. ఆయన రాజీలేని పోరాటం చేయడం వల్లనే రాష్ట్ర అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని అన్నారు. ఎస్ఎపీ జాతీయ నాయకుడు ఇరుగు పైడి, జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు, నాయకులు బలరాం, తోకల రాంబాబు, భద్రయ్య, శ్రీనివాస్, దుర్గారావు, యాకోబు, సాంబయ్య, ప్రవీణ్, మొగిలి, సాంబయ్య, అనిల్, శేఖర్ పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడేది ఏఐటీయూసీనే

కృష్ణకాలనీ, మార్చి 22: కార్మికుల హక్కులు, సమస్యలపై నిత్యం పోరాడేది ఏఐటీయూసీ కార్మిక సంఘమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. కేటీకే -1 ఇంక్లైన్‌లో ఫిట్ కార్యదర్శి సదయ్య ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించగా ఆయన హాజరై స్ట్రక్చర్ మీటింగ్‌లో జరిగిన అంశాలను వివరించారు. ఇందుకు సీఎండీ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అనేక సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాస్, గురుజపెల్లి సుధాకర్‌రెడ్డి, ఎండీ ఆసిఫ్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కొమరయ్య, ఐలయ్య, రాజయ్య, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, నరేశ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎండీ హైమద్ ఖాన్ పాల్గొన్నారు.

అంకితభావంతో పిల్లల ఆలనాపాలనా చూడాలి

అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

ములుగురూరల్, మార్చి 22 : ప్రభుత్వ గృహాల్లో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ బిడ్డలే అని, సిబ్బంది అంకితభావంతో వారి ఆలనాపాలనా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాల సదనంలో డీడబ్ల్యూవో శిరీష అధ్యక్షతన త్రైమాసిక తనిఖీలు నిర్వహించగా ఆయన హాజరై రికార్డులు పరిశీలించారు. అనంతరం పిల్లలకు అందుతున్న ఆహారం, ఇతర సౌకర్యాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం సౌకర్యాలు ఉండాలని ఆదేశించారు. భద్రత పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని అన్నారు. డీడబ్ల్యూవో శిరీష మాట్లాడుతూ హోమ్‌ను నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్వహిస్తున్నామని, బాలికలకు సొంత ఇంటి భావన కలిగే విధంగా వారి పరక్షణను చూసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించగా సైకియాట్రిస్ట్ నమ్రత పిల్లలతో మాట్లాడి కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, సీసీఐ సూపరింటెండెంట్ సుమతి, అరుణ, కృష్ణవేణి, రాణి, సంధ్య ఉన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు : ఎస్సీ

కోయవీరపురంలో మాట్లాడుతున్న ఎస్సీ డాక్టర్ శబరీశ్

వాజేడు, మార్చి 22 : మావోయిస్టులకు సహకరించొద్దని, వారికి ఆశ్రయం కల్పించొద్దని అలా చేసే వారు జైలుపాలు కావాల్సి వస్తుంద ఎస్సీ డాక్టర్ శబరీశ్ సూచించారు. మండలంలోని కోయవీరపురం గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎస్సీ మాట్లాడారు. ప్రజల రక్షణ, భద్రత కోసం ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. యువత చేడు అలవాట్లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సమస్యలు ఉంటే డయిల్ 100 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కొంగాల గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్సీ శివంఉపాధ్యాయ, వెంకటాపురం సీఐ కుమార్, వాజేడు, పేరూరు ఎస్సైలు ఎన్ రాజ్‌కుమార్, గుర్రం కృష్ణప్రసాద్, పోలీసు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం(నూగూరు) : పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను సందర్శించే సమయంలో భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సీ శబరీశ్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీఎస్ రక్షణ కోసం నలుమూలల ఏర్పాటు చేసిన సీఆర్పీఎఫ్ గార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో మావోయిస్టుల కదలికలపై అనునిత్యం దృష్టి సారించాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించాలన్నారు. ఎస్సీ వెంట సీఐ కుమార్, ఎస్సైలు తిరుపతిరావు, స్వామి, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ తీగలు అమర్చుతూ షాక్‌తో వేటగాడి మృతి

గాయపడిన గంగయ్యను మోసుకొస్తున్న పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది

గంగయ్య (ఫైల్)

ఏటూరునాగారం, మార్చి 22 : మండలంలోని చిన్నబోయినపల్లి అటవీప్రాంతంలో వన్య ప్రాణులను వేటాడేందుకు విద్యుత్ తీగలు అమర్చుతుండగా షాక్ తగలడంతో తుమ్మ గంగయ్య (55) శనివారం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలకేంద్రానికి చెందిన తుమ్మ గంగయ్య, ఎద్దు లోకేశ్, లొటపెట్టల లక్ష్మీనారాయణ ఏటూరునాగారం-చిన్నబోయినపల్లి అటవీ ప్రాంతంలో వన్య ప్రాణులను వేటాడేందుకు విద్యుత్ తీగలు అమర్చుతుండగా షాక్ తగలడంతో తుమ్మ గంగయ్య (55) శనివారం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలకేంద్రానికి చెందిన తుమ్మ గంగయ్య, ఎద్దు లోకేశ్, లొటపెట్టల లక్ష్మీనారాయణ ఏటూరునాగారం-చిన్నబోయినపల్లి అటవీ ప్రాంతంలో వన్య ప్రాణులను వేటాడేందుకు విద్యుత్ తీగలు అమర్చేందుకు వెళ్లారు. కాగా, విద్యుత్ మెయిన్ లైన్‌కు వైరు తగిలించి దూరం వరకు పరుస్తుండగా ప్రమాదవశాత్తు గంగయ్యకు విద్యుత్ వైరు తగిలింది. దీంతో 80శాతం కాలి గాయపడ్డాడు. ఇది గమనించిన లోకేశ్, లక్ష్మీ నారాయణ అక్కడ నుంచి పారిపోయారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ అంబులెన్స్‌ను తీసుకెళ్లి గంగయ్యను ఏటూరునాగారంలోని సామాజిక వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. కాగా, అక్కడ చికిత్స పొందుతూ గంగయ్య మృతి చెందాడు. సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలను బహిష్కరించండి'

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కామెర గట్టయ్య

కృష్ణకాలనీ, మార్చి 22 : సింగరేణిలో గుర్తింపు సంఘం అయిన ఏఐటీయూసీ, అధికార కాంగ్రెస్ అనుబంధ సంఘమైన ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాలను సింగరేణి నుంచి బహిష్కరించాలని సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షు డు కామెర గట్టయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాతాల రాజన్న భవన్‌లో ఆ యన మాట్లాడారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు తొత్తులుగా వ్యవహరిస్తూ సింగరేణి మనుగడను ప్రశ్నార్థంగా మారుస్తున్న ఆ సంఘాలను నమ్మొద్దన్నారు. ప్రైవేటీకరణను తమ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని చెప్తూనే, మరోవైపు సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి యాజమాన్యం పాల్గొనాలని, ఆయా సంఘాల నాయకులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించడం దేనికి సంకేతమో చెప్పాలని డి మాండ్ చేశారు. సింగరేణి కంపెనీ రాష్ట్ర ప్రభు త్వం బొగ్గు బ్లాక్‌ల వేలంపాటలో పాల్గొంటే బడా పెట్టుబడిదారులైన ఆదాని, అంబాని, వివిధ బహుళ జాతి కంపెనీలను తట్టుకోగలమా? ఒక్కసారి కార్మికులు ఆలోచించాలని కోరారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న నాయకులను గనులపైన నిలదీయాలని సూచించారు. కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న తమ ఐక్యవేదికను కార్మిక వర్గం ఆదరించాలని, తమ పోరాటాల్లో భాగస్వాములు కావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు దాసరి జనార్దన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్, ఈరెడ్డి శ్రీధర్, రాళ్లబండి బాబు, జయశంకర్, ఎండీ సాజిత్, కే నర్సింహారెడ్డి, సుదర్శన్, యుగంధర్ పాల్గొన్నారు.

జీవకోటికి ప్రాణాధారం నీరు

ప్రపంచ జల దినోత్సవంలో వక్తలు

ఏటూరునాగారం : మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రేణుక

వెంకటాపూర్/ఏటూరునాగారం/కాటారం, మార్చి 22 : జీవకోటికి నీరు ప్రాణాధారమని వక్తలు అన్నారు. శనివారం అంతర్జాతీయ జలదినోత్సవం సందర్భంగా నీటి పొదుపుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నీటి పరిరక్షణ, నీటి ఆవశ్యకత, మంచు పర్వతాల పరిరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ గురించి వివరించారు. నీటి పొదుపును ఆచరించడాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. లేకపోతే రానున్న రోజుల్లో గడ్డు పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. వెంకటాపూర్ మండలంలోని పాలంపేట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ భవ్య, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఏఎంఓ శిరీషలు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వీరేందర్, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నాగరాజు, ఆపరేటర్ రాజేశ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గాలమ్మ పాల్గొన్నారు. అలాగే, మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ గిరిబాబు చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ విజేందర్, సిబ్బంది పాల్గొన్నారు. ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రేణుక, అధ్యాపక బృందం భవన, సుమలత, నవీన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సీహెచ్ వెంకటయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పీ జ్యోతి, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ ఫాతిమా, సంపత్, మున్ని, జీవవేణి, రమేశ్, రాజశేఖర్, అభిలాష్, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు. కాటారం మండలంలోని మేడిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో భూగర్భ జల శాఖ సహకారంతో వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నీటి పొదుపుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శారద, జయలక్ష్మి, భూగర్భజల శాఖ అధికారి రామకృష్ణ, డీఆర్డీఏ డీపీఎం కిరణ్, ఎన్టీవో సీఈవో రజిత, రిసోర్స్ పర్సన్ లక్ష్మీరాజం పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు

వెంకటాపూర్, మార్చి 22 : అక్రమ అరెస్టులతో ప్రభుత్వంపై చేసే పోరాటాన్ని ఆపలేరని బీఆర్ఎస్ నాయకుడు అంతటి రాము అన్నారు. అసెంబ్లీ ముట్టడికి బీఆర్ఎస్ నాయకులు వెళ్లకుండా ముందస్తుగా వెంకటాపూర్ పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లడుతూ అబద్ధపు హామీలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసేవరకూ ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్‌కుమార్, నాయకులు రజినీకర్, మహేశ్, ఓంప్రకాశ్ ఉన్నారు.

పీఎం కుసుమ్ పథకంపై అవగాహన సదస్సు

కృష్ణకాలనీ, మార్చి 22 : కలెక్టర్ కార్యాలయంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు దరఖాస్తు చేసుకున్న భూపాలపల్లి, ములుగు జిల్లా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకం కింద భూపాలపల్లి జిల్లాలో 115, ములుగు జిల్లాలో 49 దరఖాస్తులు వచ్చినట్లు టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి తెలిపారు. శనివారం సీండీ వీసీ ద్వారా పథకం వివరాలను తెలిపారు. రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు ఎల్ విజయలక్ష్మి, ఎం సంపత్‌రావు, భూపాలపల్లి ఎస్ఈ మల్లూర్‌నాయక్, టీజీ రెడ్కో డీఎం పండరి, భూపాలపలి, ములుగు డీఈలు పాపిరెడ్డి, పీ నాగేశ్వర్‌రావు, టెక్నికల్ ఇంజినీరు వెంకటేశం, ఏడీఏలు, ఏఈలు, రెండు జిల్లాల రైతులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌వో తనిఖీ

మంగపేట, మార్చి 22 : మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్‌కుమార్, ప్రోగ్రాం అధికారి రణధీర్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. హార్ట్ రిలేటెడ్ ఇన్‌ఫెక్షన్లు గుర్తించి, అవసరమైన వైద్యం అందించాలన్నారు. ఇందుకు అవసరమైన మందుల నిల్వల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పాత స్థలంలోనే జీపీ భవనం నిర్మించాలి

మహాముత్తారం, మార్చి 23 : మండలంలోని కొర్లకుంట గ్రామ పంచాయతీ భవనం పాత స్థలంలోనే నిర్మించాలని గ్రామస్తులు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌కు తెలిపారు. కొంత కాలంగా జీపీ భ